31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
ఆదివారం,నవంబర్ 01 , 2026
పేజీలు : 8

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 : రైతులు దళారులను ఆశ్ర యించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచిం చారు. మండలంలోని కొత్తపేట గ్రామం లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టాలని, పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలకు
అప్రమత్తతే విరుగుడు

జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 : సైబర్ నేరాల నివారణకు అప్రమత్తత, అవగాహన ఎంతో ముఖ్య మని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమా ర్ అన్నారు. జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంలో భాగంగా శని వారం సాయంత్రం పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి తహసీల్దార్ చౌరస్తా వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు, ఉద్యోగ మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు పెరిగా యన్నారు. ఏదైనా అనుమానాస్పద లిం కు, సందేశం, ఫోన్ కాల్ వస్తే ఆగండి, ఆలోచించండి, ధృవీకరించండి అనే మూడు సూత్రాలు పాటించాలని సూచిం చారు. మోసానికి గురైతే వెంటనే 1930 సహాయ నంబర్ కు ఫోన్ చేయాలని లేదా సైబర్ నేర వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్ స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్సైలు, సిబ్బంది, వైద్య కళాశాల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలి

-ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

చురకలు విలేకరి, మెట్ పల్లి, అక్టోబర్ 31: నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయా లని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకా రం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, వివిధ అభివృద్ధి పనులను శని వారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల లో చేపడుతున్న నిర్మాణ పనుల పురోగ తిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించే లక్ష్యంతో చేప డుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కోరుట్ల మండ లం కల్లూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో అద నంగా నిర్మిస్తున్న తరగతి గదులు, డార్మె టరీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబం ధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అవసర మైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిం చేలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంత రం పాఠశాలలోని వంట గదిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంటగదిలో నిల్వ ఉంచిన వంట నూనె ప్యాకెట్లు, ఇతర వంట సామగ్రి, నిత్యావసర వస్తువులను పరిశీలించి వాటి నాణ్యత, నిల్వ విధానా లపై ఆరా తీశారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినులకు అం దించే ఆహార పదార్థాల నాణ్యత విష యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధి కారులకు సూచించారు. అనంతరం విద్యార్థి నులతో కలిసి జిల్లా -మిగతా 2లో

60 ఏళ్ల తర్వాత
కొండగట్టులో చందనోత్సవం

-భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31: 60 ఏళ్ల తర్వాత కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో చందనోత్సవ మహోత్సవం నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం ఐడీఓసీలో అధికారులతో చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. నవంబర్ 15 నుంచి 20 వరకు చందనోత్సవ మహా సంప్రోక్షణ, నవంబర్ 20 నుంచి డిసెంబర్ 29 వరకు 40 రోజుల పాటు నిజరూప దర్శనం ఉంటుందన్నారు. డిసెంబర్ 29న తిరిగి సింధూర లేపనం చేస్తారన్నారు. నిజరూప దర్శనానికి రోజుకు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. సాధారణ రోజుల్లో 10 వేలు, మంగళ, శని, ఆదివారాల్లో 20 వేలు, పర్వదినాల్లో 25 నుంచి 30 వేల మంది వస్తారన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మూడు చోట్ల వైద్య శిబిరాలు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక బస్సు లు నడపాలని, వేములవాడ నుంచి జగిత్యాల వెళ్లే 8 బస్సులను కొండగట్టు మీదుగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. వచ్చే వారం ప్రజాప్రతి నిధులతో సమావేశం నిర్వహిస్తా మన్నారు. ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఈవో అంజనా రెడ్డి, డీపీఓ మదన్ మోహన్ పాల్గొన్నారు.

అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జగిత్యాల, మెట్ పల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఇందిర గాంధీ వర్ధంతి వేడుకలు

తిమ్మాపూర్, అక్టోబర్, 31 : మండలం లోని మన్నెంపల్లి గ్రామం లో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత నాయకురాలు ఇందిర గాంధీ 42 వ వర్ధంతి ని గ్రామంలోని ఇందిర గాంధీ విగ్రహాలనికి పూల మాలలు వేయడం జరిగింది.. ఈ కార్యక్రమనికి గ్రామ శాఖ అధ్యక్షతన ముఖ్య అతితులు గా కాంగ్రెస్ మండలం అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్, సొసైటీ వైస్ చేర్మెన్ రావుల కృష్ణ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుచు మాజీ ప్రధాన మంత్రి గా భారత మొదటి మహిళా గా దేశానికీ సేవ చేయడం జరిగిందని, 20 సూత్రాలుపథకం ప్రవేశ పెట్టి బడుగు బలహీన వర్గాలకు పేద కుటుంబలకు భూములు పంచడం జరిగిందని నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మేడి అంజయ్య,అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్ గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జపర్, ఎస్సి సెల్ అధ్యక్షులు వేముల దేవేందర్, సొసైటీ డైరెక్టర్స్ పార్నంది దుర్గయ్య,మాజీ సర్పంచ్ గడ్డం సుగుణ,నో?సెల్ మీడియా పార్నంది శ్రీనివాస్,మారకొండ లత, సంధి లక్మి, మెరుగు అన్న పూర్ణ,బోయిని ఎల్లయ్య, దుర్గం జంపాయ్య,బసిర్,జేజేల కొమురయ్య,సానగొండ సంపత్ , కొయ్యేడ తిరుపతి గౌడ్ ,దశరతం, బూడిద శ్రీనివాస్, బినపల్లి బాలయ్య, మనుపటి లచ్చయ్య, గట్టుగారి వీరయ్య నాంపల్లి శ్రీనివాస్, గుంటి సూరయ్య, కొయ్యేడ చెంద్రయ్య జక్కుల ఆంజనేయులు,,బూడిద సంపత్ తదితరులు పాలుగోన్నారు.

అందుబాటులో ఉండి..

సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 31 : తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్,రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు.సేవలపై ఆరా తీశారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుల, ఆదాయం,నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం,రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి..సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్,ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

కొడుకు చేతిలో తండ్రి హతం

చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 31 : ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో దారుణం జరిగింది. మేడిపల్లి వెంకటేశం తన సొంత కొడుకు లక్ష్మణ్ చేతిలో హతమయ్యాడు. శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. భూ వివాదంతో గొడవ జరిగి హత్యకు దారితీసిందని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం ముందస్తు నివారణ చర్యలు చేపడుతోందని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. శనివారం ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకొని వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వినియోగం అధికంగా ఉండే వరి పంట సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.రానున్న కాలంలో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉన్నందున వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. బీవీఆర్‌జీ పథకం కింద చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో తీవ్రత చూపుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, మండల ఇరిగేషన్ ఏఈ భాస్కర్‌రెడ్డి, ఏఈఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ఉషశ్రీ, ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నాణ్యతతో

త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి.... కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించి వారి చదువు, వసతులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దే శించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. భోజనం తయారీలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థినులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటు విద్యార్థినులకు మెరుగైన విద్యా, వసతి సదుపాయాలు కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సంస్థాగత బలోపేతానికి

బూత్ అధ్యక్షుల నియామకం

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 31 : బిజెపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే దిశగా హుజూరాబాద్ పట్టణంలోని మూడు బూత్‌లకు అధ్యక్షులను నియమించినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో 29వ బూత్ అధ్యక్షుడిగా బెజ్జంకి రాజేందర్, 47వ బూత్ అధ్యక్షుడిగా పల్లెపు భాస్కర్, 63వ బూత్ అధ్యక్షుడిగా డొరి ఐలయ్యలను నియమించారు. ఈ సందర్భంగా తూర్పాటి రాజు మాట్లాడుతూ.. పార్టీకి బూత్ స్థాయి కమిటీలే పునాదులని, పార్టీ బలోపేతంలో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజలకు వివరించాలని నూతనంగా నియమితులైన అధ్యక్షులకు పిలుపునిచ్చారు.నవంబర్ 5న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగరంలో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తూర్పాటి రాజు కోరారు.

విద్యార్థులతో ఈ-వేస్ట్ సేకరణ కార్యక్రమం

చురకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి) కమాన్ పూర్ అక్టోబర్ 31. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో "ఈ-వేస్ట్ (విద్యుత్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) నిర్వహణ"పై అవగాహన కల్పిస్తూ, కమాన్ పూర్ మండలం, ఎంపీపీ ఎస్ నాగారం పాఠశాలలో "ఇ -వేస్ట్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లేష్ గోదారి మాట్లాడుతూ, ఈ-వేస్ట్‌ను సాధారణ చెత్తలో కలిపి పడేయడం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. పాత మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, కేబుళ్లు, కీబోర్డులు, మౌస్‌లు, పాడై పోయిన టీవీ 4లు, టీవీ రిమోట్లు, పాడైన ఎలక్ట్రానిక్స్ బొమ్మలు, పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి వ్యర్థాలను సరైన పద్ధతిలో సేకరించి, అధీకృత ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలకు అందజేయాల్సిన అవసరం ఉందని వివరించారు.విద్యార్థులు తమ ఇళ్లలోని కుటుంబ సభ్యులకు ఈ-వేస్ట్ నిర్వహణ ప్రాముఖ్యతను తెలియజేయాలని, ఉపయోగంలో లేని ఎలక్ట్రానిక్ వస్తువులను బాధ్యతాయుతంగా వేరు చేసి సేకరించాలని సూచించారు. తద్వారా విద్యార్థులు తమ కుటుంబాల్లోనే కాకుండా సమాజంలో కూడా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించగలరని పేర్కొన్నారు.

ఈ-వేస్ట్ నిర్వహణ ఎందుకు ముఖ్యం?

ఈ-వేస్ట్‌లో ఉండే కొన్ని హానికర పదార్థాలు నేల, నీరు, గాలి కలుషితం కావడానికి కారణమవుతాయి. వీటిని సాధారణ చెత్తతో కలిపి పడేయడం లేదా కాల్చడం వల్ల ఆరోగ్య, పర్యావరణ సమస్యలు తలెత్తవచ్చు. అదే సమయంలో, ఈ వ్యర్థాల్లో ఉండే కొన్ని లోహాలు, ఇతర పదార్థాలను శాస్త్రీయ పద్ధతిలో తిరిగి వినియోగించుకోవచ్చు. అందువల్ల ఈ-వేస్ట్‌ను వేరు చేసి, సురక్షితంగా సేకరించి, అధీకృత రీసైక్లింగ్ కేంద్రాలకు అందించడం అత్యంత అవసరం.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ, సామాజిక బాధ్యత, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. "ఈ-వేస్ట్‌ను బాధ్యతగా సేకరిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం -- భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన భూమిని అందిద్దాం" అనే సందేశంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రమేష్,రవికుమార్, జ్యోతి , ప్రీ ప్రైమరీ సిబ్బంది స్వాతి, శైలజ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చురకలు ప్రతినిధి,జగిత్యాల,అక్టోబర్ 31 : జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో ఖాళీగా ఉన్న 4 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. అతిథి వ్యాయామ ఉపాధ్యాయుడు (పురుషులకు ప్రాధాన్యత) బీపీఈడీ అర్హతతో బీర్ పూర్, మెట్ పల్లి బాలుర గురుకులాల్లో, వేతనం రూ.20 వేలు ఉంటుందని, అతిథి ఆరోగ్య పర్యవేక్షకుడు (పురుషులు) బీఎస్సీ నర్సింగ్ అర్హతతో జగిత్యాల విలీన బాలుర జూనియర్ కళాశాలలో, వేతనం రూ.20 వేలు ఉంటుందని, అతిథి జూనియర్ అధ్యాపకురాలు (ఫిజిక్స్ – మహిళలు) ఎంఎస్సీ ఫిజిక్స్, బీఈడీ అర్హతతో, రాజారంలోని బాలికల జూనియర్ కళాశాలలో, వేతనం రూ.27 వేలు ఉంటుందని, అతిథి ఉపాధ్యాయురాలు (గణితం – మహిళలు) ఎంఎస్సీ గణితం, బీఈడీ, టెట్ అర్హతతో పెగడపల్లి (గొల్లపల్లి) బాలికల గురుకులంలో వేతనం రూ.24 వేలు ఉంటుందని,నియామక కాలం 6 నెలలు మాత్రమేనని, నవంబర్ 1 నుంచి 3 సాయంత్రం 4 గంటలలోపు విలీన బాలుర జూనియర్ కళాశాల, జగిత్యాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ప్రదర్శన పాఠాలు నవంబర్ 4న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని, వివరాలకు 9154102664 నంబర్ కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

ఆరుతడి పంటలకు ప్రాధాన్యం చూపాలి

చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 31 : ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతను బట్టి వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం చూపాలని మండల వ్యవసాయధికారి దీపికా అన్నారు. శనివారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయ రంగంపై వాతావరణ ప్రభావం,ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. నీటి వసతులకు అనుగుణంగా ఆయిల్‌పామ్ వంటి వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులు భూసారాన్ని కాపాడుకుంటూ,నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వాతావరణ మార్పులకు అనుగుణంగా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణేష్, ఏఈఓలు పద్మావతి, నరేష్, కార్యదర్శి రామ్ మోహన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 31 : మహనీయుల ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జగిత్యాల పట్టణంలో శనివారం ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆమె ఆధ్వర్యంలో ఇరువురి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సమీండ్ల వాణి మాట్లాడుతూ దేశ సేవలో చెరగని ముద్ర వేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అని, దేశ అభివృద్ధి, జాతీయ భద్రతలో ఆమె సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ పటేల్ అని, సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు మానపురి పవిత్ర, సుంకేటి మమత, అరవ లక్ష్మి, కోరే జయ, జంబర్తి గంగలక్ష్మి, పులి రమా, చేట్టే గంగాధర్, బొలుసాని శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, ఖాజా కమలుద్దీన్, వసుకుద్దీన్ అన్సారీ, చీటి లక్ష్మీనారాయణ, నవీన్, కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, పద్మజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

-16వేల జరిమానా విధింపు దుకాణాలు సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 31 : కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు శనివారం కోరుట్ల పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ హౌస్‌లలో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు మొత్తం రూ.16 వేల జరిమానా విధించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోని దుకాణదారులు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి, దుకాణాల వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై (ఎస్ డబ్ల్యూ ఎం) – 2026 చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రికార్డు అసిస్టెంట్ జగదీష్, హేమంత్, మున్సిపల్ జవాన్లు చిట్యాల రమేష్, చంద్రప్రకాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా టిప్పర్ పట్టివేత

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను ఇబ్రహీంపట్నం పోలీసులు శనివారం ఉదయం పట్టుకున్నారు. కథలాపూర్ మండలం బొమ్మెన వాగు నుంచి ఇసుకను టిప్పర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఇబ్రహీంపట్నం మీదుగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు మార్గమధ్యలో అమ్మక్కపేట గ్రామ శివారులో టిప్పర్‌ను అడ్డుకుని పట్టుకున్నారు. అనంతరం టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

స్పర్శ్ విధానంతో పాఠశాలలపై భారం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 : ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను సులభతరం చేయాల్సిన స్పర్శ్ విధానం ప్రధానోపాధ్యాయులకు కొత్త తిప్పలు తెచ్చిపెడుతోందని పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనంద్ రావు అన్నారు. కొడిమ్యాల మండలం పూడూరు జెడ్పీహెచ్ఎస్ లో ఉద్యోగ విరమణ చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉమాదేవి సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ వినియోగం నుంచి చిన్న మరమ్మతుల బిల్లుల వరకు కొటేషన్లు, వెండర్ వివరాలు, డీడీవో అనుమతులు తప్పనిసరి చేయడం భారంగా మారిందన్నారు. స్టేషనరీ, ఆటో చార్జీలు, కుళాయిల మరమ్మతులు వంటి చిన్న ఖర్చులకు కూడా అనుమతులు తప్పనిసరి చేశారన్నారు. వెండర్ ఖాతాలో డబ్బులు జమకు 15 రోజులు పడుతుండటంతో వ్యాపారులు అప్పుపై సరుకులు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదన్నారు. ఈ విధానంలో మార్పులు తీసుకురావాలని, లేదంటే పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరాజు, పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంజుల, జిల్లా కార్యదర్శి విజయ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, అంజయ్య, ప్రభుదాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థుల రాస్తారోకో ధర్నా

చురకలు, విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 31 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం నుండి జగదేవుపేట, చెర్లపల్లె గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయమై,దుమ్ము దూళితో ప్రయాణ సంకటంగా మారడంతో వెంటనే బిటిరోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ జగదేవుపేట గ్రామస్థులు మండలకేంద్రం వెల్గటూర్ అంబేద్కర్ కూడలి వద్ద రాష్ట్ర రహదారిపై శనివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. గత పదేళ్లుగా జగదేవుపేటప్రజలు రోడ్డు చెడిపోవడంతో మండల కేంద్రంతోపాటు విద్యార్థులు స్కూళ్లకు,అత్యవసర వైద్యం కోసంవెళ్లాలంటేనరకయాతన పడుతున్నట్లు,గుంతలతో తరుచుగా ప్రమాదాలు జరుగు తున్నాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర మంత్రిఅడ్లూరి లక్ష్మన్ కుమార్ వెంటనే స్పందించి తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని లేకుంటే గ్రామంనుండి రాష్ట్ర రాజధా ని హైదరాబాద్ కు పాదయాత్ర చేపడతామని హెచ్చరించారు. రాస్తారోకో కార్యక్రమాన్ని పోలీసులు విరమింపజేయగా ర్యాలీగా వెళ్లి మండల అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ములరాంపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) : సమాజంలోని ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని, వాటిని స్వేచ్ఛగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పౌరహక్కుల దినోత్సవాన్ని శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ములరాంపూర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించాలని పేర్కొన్నారు. పౌరహక్కులకు భంగం కలిగినప్పుడు చట్టపరంగా న్యాయం పొందేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్, జీపీఓ గుండ శ్రీనాథ్, సర్పంచ్ కనుగంటి లాస్య ప్రియ, హాస్టల్ వార్డెన్ పెద్దులు,నాయకులు కానుగంటి శేఖర్, పంచాయతీ కార్యదర్శి జె. ప్రసాద్, ఆశా కార్యకర్త జె. రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు మార్గదర్శి వల్లభాయ్ పటేల్

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

చురకలు ప్రతినిధి,జగిత్యాల,అక్టోబర్ 31 : దేశ ఐక్యత,సమగ్రతకు మార్గదర్శకుడైన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు.భారత తొలి ఉప ప్రధాని,భారతరత్న సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఎస్పీ అశోక్‌కుమార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సిబ్బందితో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు తమను తాము అంకితం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని,ఆయన దూరదృష్టి,నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, శ్రీధర్, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజక్కపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-పశుగ్రాస సాగుపై అవగాహన

చురకలు,విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 31 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లిలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.అనంతరం వర్షాలు సకాలం లో కురవకపోవడం వల్ల పశువులకు పచ్చిగడ్డి కొరత ఏర్పడి పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండడంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వీబీజీ రామ్జీ పథకం ద్వారా ఒక ఎకరం భూమిలో పశు గ్రాసం పెంపకం చేపడితే రూ.14,000 వరకు ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ పథకంతో గ్రామీణ ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలు, వ్యవసాయం, పశుపోషణకు ఉపయోగపడే అంశాల గురించి గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.వీబిజి రాంజీ పథకం ద్వారా జల శ్రవంతిలో భాగంగాఫాంపాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనిద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటిఎద్దడిని నివారించే చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మర్రి పోచయ్య, సెక్రటరీ స్రవంతి, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, విఆర్ఎ వెంకటేష్ వార్డు సభ్యులు బోడకుంటి తిరుపతి, బొడ్డు రమేష్, కొమిరె రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎల్-1 జాబితాపై విచారణ

-ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలి, వర్షపు నీటిని ఒడిసిపట్టాలి
-ఇబ్రహీంపట్నం ఎంపీఓ రామకృష్ణ రాజు

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ పంచాయతీని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) రామకృష్ణ రాజు శనివారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల ఎల్-1 జాబితాపై ఎంపీఓ విచారణ చేపట్టారు. జాబితాలోని లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ నిర్వహించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఎంపీఓ సూచించారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో నీటి కొరతను తగ్గించేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతల పనులను పరిశీలించి, నిర్మాణ పురోగతిని సమీక్షించారు. గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించారు. గ్రామ వీధులు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను గమనించి, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బూర్ల నిరోషా, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా

-కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి
-ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు : సుతారి రాములు

చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 31 : కార్మికుల హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్రనాయకుడు సుతారి రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ హమాలీ కార్మికుల అడ్డాల వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాలను ఆవిష్కరించి కార్మికులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఏర్పాటైన ఏఐటీయూసీ భారతదేశంలో తొలి కార్మిక సంఘమని తెలిపారు. ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, బోనస్, కరువు భత్యం, కనీస పెన్షన్ వంటి హక్కులు సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తోందని విమర్శించారు .ఎనిమిది గంటల పని దినానికి బదులుగా 12 గంటలు పని చేయించే విధానాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించకుండా, కనీస వేతనాల చట్టాలను సైతం సక్రమంగా అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, చట్టాల అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక సంఘాలు ఇప్పటివరకు 28 సార్లు సమ్మెలు నిర్వహించాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటంతో పాటు రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అనంతరం కార్మిక ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్లకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నం రాధా, అందె వంశీకృష్ణ, రామిల్ల రాంబాబు, ఎండీ సమీర్, సాయిబాబా, రాజ్‌కుమార్, రాగుట్ల సాయి, శ్రీకాంత్, గంగారం, నరసింహులు, సాయిలు, సుగుణ, రమేష్, బదిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో వైద్యం అందక మహిళ మృతి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ

చురకలు విలేకరి, బీర్ పూర్, అక్టోబర్ 31 : వైద్యం అందక బండారి సుశీల మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బండారి సుశీల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిమ్స్ లో వెంటిలేటర్ లేకపోవడంతో గాంధీకి తరలించామని, అక్కడ ఆపరేషన్ యంత్రం పనిచేయడం లేదని సూపరింటెండెంట్ చెప్పారన్నారు. ఉస్మానియాకు తరలిస్తుండగానే సుశీల చనిపోవడం విషాదకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గాంధీలో యంత్రం ఏడాదిగా పనిచేయకపోయినా మరమ్మతు చేయలేదన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా సమగ్ర సేవలు అందడం లేదని, సీఎం సహాయ నిధి సాయం సరిపోవడం లేదన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, వెంటిలేటర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పీటీసీలు రమణ, శంకర్, మాజీ ఎంపీపీ రమేష్, నాయకులు సుభాష్, జోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

-జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది

చురకలు ప్రతినిధి హుజురాబాద్, **అక్టోబర్ 31 :** భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ సమైక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సుహాసిని మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగా.. సంస్థానాలు విలీనమై సంపూర్ణ భారతదేశంగా అవతరించిందని అన్నారు. దేశ సమగ్రతకు ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, సీనియర్ సహాయకులు జె. వాణి, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, శానిటరీ జవాన్ ప్రతాపరాజు, ఇతర మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మంథనిలో అధిక ధరల దందా

-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త

చురకలు ప్రతినిధి మంథని, **అక్టోబర్ 31:** మంథని పట్టణంలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని, అధికారులు తక్షణమే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త నాయిని సంతోష్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ మంథని పట్టణంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి భారంగా మారాయన్నారు. గ్యాస్ ధరలు పెరిగాయనే సాకుతో గత ఏడాది పెంచిన టిఫిన్, భోజనం ధరలు గ్యాస్ ధరలు తగ్గినా ఇప్పటివరకు తగ్గించలేదన్నారు. హోటళ్లలో ఒక ప్లేట్ ఇడ్లీ,దోశ ధరలు అమాంతం పెంచేశారని,క్వాలిటీ మాత్రం దిగజారిందని ఆరోపించారు. అలాగే కిరాణా దుకాణాల్లో బియ్యం,నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకుల ను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతుండటం తో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆహార, పౌర సరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ అధికారులు మంథని పట్టణంలోని అన్ని వ్యాపార సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మేవారిపై, రేటు లిస్టు ప్రదర్శించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు నాయిని సంతోష్ తెలిపారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

చురకలు ప్రతినిధి హుజురాబాద్, **అక్టోబర్ 31 :** ప్రజలకు వైద్య సేవలు అందించే బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్న అధికారులు, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. శనివారం ఆమె హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతి వార్డును సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య పరికరాల వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్, హుజురాబాద్ ఆర్డీవో జలకుమారి, డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ హబీయోద్దీన్ ఖాన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్, తహసీల్దార్ జక్కని నరేందర్, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్ కోయల్‌కార్ భారతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఎన్నికల పరిశీలకులుగా నర్సాగౌడ్ నియామకం

చురకలు ప్రతినిధి,నిర్మల్, **అక్టోబర్, 31 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహాసభలు నిర్వహించి నూతన కమిటీల నియామకం కోసం రాష్ట్ర నాయకులను ఉమ్మడి జిల్లాల పరిశీలకులుగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమించడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని నాలుగు జిల్లాలు నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ గారిని నియమించడం జరిగింది. నవంబర్ 1 నుండి 30 వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మహాసభలను నిర్వహించి నూతన జిల్లా కార్యవర్గాలను ఎన్నుకోవడం జరుగుతుంది. నామీద నమ్మకంతో ఉమ్మడి జిల్లా పరిశీలకులుగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ నాలుగు జిల్లాలలో మహాసభలను నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలియజేసారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

-నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 31 : ఎల్ఎండీ కాలనీలోని మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో శనివారం మాజీ ప్రధాని,దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.దేశానికి ఆమె అందించిన సేవలను, దేశాభివృద్ధిలో పోషించిన పాత్రను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, పోరండ్ల పీఏసీఎస్ చైర్మన్ గోపు తిరుపతిరెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు,చింతల లక్ష్మారెడ్డి,కంది చిన అశోక్ రెడ్డి,పి.మహేష్,కొత్త తిరుపతిరెడ్డి, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పోలు రమేష్, రామ్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి

-వీణవంకలో ఘన నివాళి

చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 31 : భారత మాజీ ప్రధానమంత్రి, ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.బ్యాంకుల జాతీయీకరణ,హరిత విప్లవం, పేదరిక నిర్మూలన వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని,ఆమె ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.గంగాడి రాజిరెడ్డి,గంగాడి తిరుపతిరెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,సర్పంచ్ అందె శ్రీమతి కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ రషీద్,మాదాసి సునీల్,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల సత్యనారాయణ,ఉప సర్పంచ్ మద్ది మహేశ్, చొక్కరావు, మోటం శ్రీనివాస్,చిలువేరు రమేష్, సంపత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

అకాల వర్షం.. రైతన్నల ఆవేదన

చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 31 : వీణవంక మండల కేంద్రంతోపాటు మల్లారెడ్డిపల్లి,తదితర గ్రామాలలో శనివారం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.ఆరుబయట ఆరబోసిన ధాన్యపు కుప్పలు తడవకుండా రైతులు వర్షంలోనే తడుస్తూ ప్లాస్టిక్ కవర్లు (టార్పాలిన్లు) కప్పేందుకు నానా తంటాలు పడ్డారు. ధాన్యం రాశుల చుట్టూ నీరు చేరకుండా పారలతో కాలువలు తీస్తూ నీటిని మళ్లించారు. చేతికందిన పంట వర్షార్పణమై రంగు మారుతుందేమోనని రైతులు లబోదిబోమంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆదుకోవాలని రైతాంగం కోరుతోంది.

ఆపదలో ఆపన్నహస్తం..

-మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 : ప్రజల రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా తమ బాధ్యతేనని ఎల్లారెడ్డిపేట పోలీసులు మరోసారి చాటుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు మానవత్వంతో స్పందించి రోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోయిన ఓ మహిళకు సకాలంలో సహాయం అందించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై శనివారం ఉదయం ఓ మహిళకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయింది. అదే సమయంలో అటుగా విధి నిర్వహణలో వెళ్తున్న బ్లూకోల్ట్ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారి ఈ ఘటనను గమనించారు.వెంటనే స్పందించిన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మహిళ వద్దకు చేరుకుని ఆమెకు ప్రథమ చికిత్స అందించారు. ఆమె చేతులు, కాళ్లు రుద్దుతూ సపర్యలు చేయడంతో కొద్దిసేపటికి మహిళ స్పృహలోకి వచ్చింది. ఆపద సమయంలో సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిలను మండల ప్రజలు అభినందిస్తున్నారు.పోలీసులంటే కేవలం శాంతిభద్రతల పరిరక్షకులే కాదు.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచే ఆపన్నహస్తాలని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 : ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల ప్రమీల బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సీఏ, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగాలని, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామ రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాత్రికేయుడికి పితృవియోగం

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 31 : హుజూరాబాద్లో పాత్రికేయునిగా పనిచేస్తున్న బొడ్డ శ్రీనివాస్ తండ్రి మల్లయ్య (70) శనివారం వారి స్వగ్రామం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో మృతిచెందారు. కాగా మల్లయ్య మృతికి హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కాయిత రాములు, కామిడి రవీందర్, సీనియర్ జర్నలిస్ట్ కోరం సుధాకర్ రెడ్డి, తిరునగరి ఆంజనేయ స్వామి, మామిడి రవీందర్, గద్దం ధర్మారెడ్డి, కే సి రెడ్డి నరసింహారెడ్డి, సురేష్ బాబు, హర్షవర్ధన్, మహేష్, అల్లి నరేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, పబ్బ తిరుపతి, టీ న్యూస్ మహేష్, గోలి నరసింహారెడ్డి, సతీష్, సత్యరాజ్, నిమ్మటూరి సాయి కృష్ణ, శ్రీనివాస్, నంబి భరణి కుమార్, ఎన్టీవీ రాజు, సృజన్, ఎండి మక్బూద్, కేసరి మధుకర్, పోతరాజు సంపత్, రజనీకాంత్, గోస్కుల చందు, కుడికాల సాయి, నాగవెల్లి రాజు తదితరులు పాత్రికేయుడు బొడ్డ శ్రీనివాస్ తండ్రి మల్లయ్య పట్ల సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

బాలల భద్రత అందరి బాధ్యత : న్యాయమూర్తి బి. నిఖిత

చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 31 : బాలల హక్కులను పరిరక్షించడంతో పాటు,వారిపై జరిగే లైంగిక నేరాలు,వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. నిఖిత పిలుపునిచ్చారు. బాలలకు భయరహితమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నిర్మల్ ఆధ్వర్యంలో శనివారం సోన్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నివారణ, బాల్యవివాహాల నిర్మూలన, పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బి. నిఖిత మాట్లాడుతూ, బాలలపై జరిగే లైంగిక నేరాల నివారణలో పోక్సో చట్టం-2012 కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. బాలలపై ఏదైనా నేరం లేదా వేధింపులు జరిగినట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు .బాధిత బాలల వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, వారికి అవసరమైన రక్షణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. బాలల సమస్యలు లేదా హక్కుల ఉల్లంఘన జరిగిన సందర్భాలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యంచేయకుండా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బాలల భద్రత, సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ప్రతి బాలుడు, బాలిక ఎలాంటి భయం, వివక్ష,వేధింపులు లేకుండా గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపేలా సురక్షిత సమాజాన్ని నిర్మించడమే ఈకార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. నిఖిత,సోన్ ఎస్ఐ కె.గోపి, వివిధ శాఖల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో నేడు వినూత్నంగా "అనుభవాల సమ్మేళనం"

-సప్తతి సౌహార్దం పేరిట సమావేశం

-హాజరుకానున్న సీనియర్ సిటిజన్లు

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 31 : హుజూరాబాద్ పట్టణంలో నేడు (నవంబర్ 1, 2026) ఆదివారం రోజున ఒక వినూత్న సదస్సు జరగనుంది. డెబ్బై ఏళ్ల వయస్సు పైబడిన సీనియర్ సిటిజన్లను ఒకే వేదికపైకి తీసుకువస్తూ "మార్నింగ్ ఫ్రెండ్స్" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "అనుభవాల సమ్మేళనం" (సప్తతి సౌహార్దం) పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. స్థానిక వి.ఎల్.ఆర్. ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండిఈ సదస్సు ప్రారంభం కానుంది. వివిధ రంగాలలో విశేష అనుభవాలు గడించిన హుజూరాబాద్ పట్టణానికి చెందిన సుమారు వందమంది సీనియర్ సిటిజన్లు ఈ సమ్మేళనంలో పాల్గొని తమ జీవిత అనుభవాలను పంచుకోనున్నారు. హుజూరాబాద్ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా మొదటిసారి జరుగుతున్న ఈ కార్యక్రమం ఇప్పుడు స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది.ఈ సదస్సు నిర్వహణ వెనుక ఉన్న "మార్నింగ్ ఫ్రెండ్స్" స్వచ్ఛంద సంస్థకు ఒక ప్రత్యేకత ఉంది. హుజూరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రతిరోజూ వాకింగ్ చేసే కొందరు వ్యక్తుల ఆలోచనల నుంచి ఈ సంస్థ పుట్టుకొచ్చింది. ఇందులో పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారు.ఈ సంస్థ కేవలం పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ నిషేధం, నీటి పొదుపు వంటి సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యపరచడమే కాకుండా, నిరుపేద విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడేవారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోంది. సంస్థ సభ్యుల నుండి మాత్రమే విరాళాలు సేకరించి ఈ సేవలు అందిస్తుండటం విశేషం. ఇటీవల కాట్రపల్లి గ్రామానికి చెందిన శరణ్య అనే నిరుపేద బాలిక వైద్య ఖర్చుల కోసం ఈ సంస్థ సభ్యులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.తెలంగాణ రాష్ట్ర ఎస్.సి. కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావుల సహకారంతో నడుస్తున్న ఈ సంస్థకు బత్తుల సమ్మయ్య అధ్యక్షులుగా, మామిడిపెల్లి సాయి కార్యనిర్వాహక అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. హుజూరాబాద్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి సీనియర్ సిటిజన్స్ అనుభవాలను ఉపయోగించుకోవాలనే బండ శ్రీనివాస్ ప్రతిపాదనతో ఈ సదస్సు రూపుదిద్దుకుందని సామాజిక ఉద్యమకారులు ఆవునూరి సమ్మయ్య, పల్లల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలు, రాజకీయ చైతన్యం మరియు సామాజిక సమస్యల పరిష్కారాలపై పెద్దల అనుభవాలను నేటి యువతరానికి అందించడమే ఈ సదస్సు ముఖ్యలక్ష్యమని వారు వివరించారు.దీంతో పాటు, వృద్ధులందరినీ ఒకే చోటుకి చేర్చి వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు, వారందరికీ చిరు సన్మానం కూడా ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు, రాజపల్లి గ్రామ సర్పంచ్ కే. మల్లారెడ్డి వెల్లడించారు.

కరీంనగర్ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌కు

ప్రతిష్ఠాత్మక "కేంద్ర హోంమంత్రి దక్షతా పథకం

చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 31 : కరీంనగర్: విచారణ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌కు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు "కేంద్ర హోంమంత్రి దక్షతా పథకం -- 2026" లభించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 155/2019 హత్య కేసులో ఆయన అత్యుత్తమ దర్యాప్తు నిర్వహించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా ఛార్జిషీట్ దాఖలు చేయడంతో, కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు మొత్తం 15 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 1,500 జరిమానా విధించింది.ఈ కేసులో ఆయన కనబరిచిన వృత్తిపరమైన నైపుణ్యం, నిబద్ధతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్, ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు లభించడం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన సాధించిన విజయం ఇతర పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అభినందించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణార్థం భారీ కొవ్వొత్తుల ర్యాలీ

-సిపి గౌష్ ఆలం పిలుపు

చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ ,అక్టోబర్,31 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల ముగింపు సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రినగరంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీని అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కమిషనరేట్ ఆవరణలోని పోలీస్ అమరవీరుల స్థూపం వరకు సాగింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం పాటు ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, విజయ్‌కుమార్, హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు మత పెద్దలు,పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి అమరులైన పోలీసు వీరులకు నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ,ప్రజల శాంతిభద్రతల రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 154 మంది పోలీస్ సిబ్బంది వీరమరణం పొందగా, అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఇప్పటివరకు మొత్తం 47 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలుఅర్పించారని గుర్తుచేశారు. సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గత 10 రోజులుగా అమరవీరుల పరేడ్, జిల్లాలోని సుమారు 29 మంది అమరుల కుటుంబాల సభ్యులను పిలిచి సన్మానించడం,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సైకిల్ ర్యాలీ, రక్తదాన శిబిరాలు మరియు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరాలు నిర్వహించామని తెలిపారు.పోలీసులు నిరంతరం ప్రజా రక్షణ, శాంతిభద్రతల కోసమే పనిచేస్తున్నారని, ప్రజలు పోలీసులను వ్యతిరేక దృక్పథంతో చూడకుండా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలకు ఖాకీ యూనిఫాం విలువ, గౌరవాన్ని వివరించి భవిష్యత్తులో దేశ రక్షణలో భాగస్వాములయ్యేలా యూనిఫాం సర్వీసుల్లో చేరేందుకు ప్రోత్సహించాలని కోరారు.శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలను స్మరిస్తూ, వారికి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన ముజాహిద్ హుస్సేన్

చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 31 : ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయంలో హుజురాబాద్ ముస్లిం మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో గులాం అహ్మద్ హుస్సేన్ ముస్లింల సమస్యలపై, వక్ఫ్ బోర్డు కు సంబంధించిన పలు అంశాలపై అలుపెరగని, గొంతుకగా సేవలు అందించాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వానికి ముస్లింల సమస్యలను నివేదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జమియతుల్ ఉలెమా హుజరాబాద్ అధ్యక్షుడు హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు కృషి చేద్దాం : కలెక్టర్ చిత్రా మిశ్రా

చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 31 : రాజనీతిజ్ఞుడు, ఉక్కు మనిషి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రతను పెంచేందుకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్..అధికారులు,సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు.దేశ ఐకమత్యం భద్రతను కాపాడేందుకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పటేల్ ముందు చూపు, కార్య దక్షతతో సంస్థానాలను దేశంలో విలీనం చేశారన్నారు. కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అలాంటి మహనీయులు చూపిన బాటలో నడుస్తూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో... ఎన్ఎంఎంఎస్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-రెండు కేంద్రాల్లో పరీక్షకు హాజరుకానున్న 382 మంది విద్యార్థులు

-మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 31 : హుజూరాబాద్ పట్టణంలో నవంబర్ 1న ఆదివారం రోజు నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ కోసం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 191 మంది, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల కేంద్రంలో 191 మంది చొప్పున మొత్తం 382 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఎనిమిది గదులు, ఎనిమిది మంది ఇన్విజిలేటర్లు, ఒక క్లర్క్, ఒక రిలీవర్‌ను నియమించామని వివరించారు. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంలో ఏడు గదులు, ఏడుగురు ఇన్విజిలేటర్లు, ఒక క్లర్క్, ఒక రిలీవర్‌ను నియమించమని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా చేల్మల్ల సంజీవరెడ్డి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా చల్లూరి అరుణ్, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా గొర్రె చిరంజీవి, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా తిరుపతమ్మ బాధ్యతలు నిర్వహిస్తారని ఎంఈవో తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ విడపు శ్రీనివాస్ వెల్లడించారు.

"అన్నం సమ్మి రెడ్డికి" కన్నీటి వీడ్కోలు

చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 31 : శంకరపట్నం మండలం మొలంగూరు గ్రామానికి చెందిన రైతు అన్నం సమ్మిరెడ్డి (65) అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు గ్రామస్తులు బంధువుల అశ్రునయనాల మధ్య జరిగాయి. సమ్మిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. గ్రామస్తులు పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సమ్మిరెడ్డి పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన అంతిమయాత్ర ఉద్వేగంగా సాగింది. కుమారుడు అన్నం లక్ష్మారెడ్డి తండ్రి చితికి నిప్పంటించారు. అంత్యక్రియల్లో పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సుదీర్ఘ పోలీస్ సేవలకు ఘన సన్మానం

చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 31 : నిర్మల్ జిల్లాలో సుదీర్ఘకాలం అంకితభావంతో ప్రజలకు సేవలందించిన మామడ ఎస్ఐ ఎం. హన్మాండ్లు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. జ్యోతిరామ్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్‌లు వారి నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన సేవలను కొనియాడుతూ, పోలీస్ శాఖకు వారు అందించిన సేవలు చిరస్మరణీయమని, వారి అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధత ప్రస్తుత మరియు భావితరాల పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గోపి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. సాయికుమార్, ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ (సీఐ), కే. సాయికృష్ణ (ఆర్ఎస్ఐ), జాయింట్ సెక్రటరీ సంతోష్, కోశాధికారి మాధవ్, కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, సాయికిరణ్, వెంకటరమణ, గంగాధర్, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అధికారులు వారి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

ప్రశాస్త యాప్‌పై ఉపాధ్యాయులకు అవగాహన శిక్షణ

చురకలు ప్రతినిధి,నిర్మల్, అక్టోబర్, 31 : ప్రభుత్వ విద్యాశాఖ, సమగ్ర శిక్ష నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో యాప్‌పై జిల్లాస్థాయి ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రశస్త యాప్ ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రాథమిక దశలోనే గుర్తించి,వారికి అవసరమైన విద్యా సహాయం,సేవలు అందించేందుకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సమ్మిళిత విద్యను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.ప్రత్యేక ఉపాధ్యాయులు మండల స్థాయిలో అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాలల ప్రిన్సిపాళ్లకు అర్ధదిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లా స్థాయి శిక్షణలో పొందిన అవగాహనను సమర్థవంతంగా మండల స్థాయిలో అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం,జిల్లా రిసోర్స్ ఉపాధ్యాయులు దయానంద్,రాజశేఖర్,సునీల్,నరేష్, వినోద్,ఐఈఆర్పీఎస్,ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ధన్వాడకు సచ్చిదానంద స్వామి రాక

చురకలు పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 31 : ఆధ్యాత్మిక పరవచకులు, అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆదివారం నాడు భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి విచ్చేయనున్నారు. ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి 10 గంటలకు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వగ్రామం ధన్వాడకు చేరుకుంటారు. లోక కళ్యాణార్థం ఇక్కడి దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతి కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. అనంతరం భక్తులను దివ్య భాషణం ఇస్తారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా మంథనికి బయలుదేరి వెళ్తారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 2 గంటలకు నియోజకవర్గం తో పాటు, వివిధ జిల్లాల నుంచి విచ్చేసే భక్తులకు దర్శనమిస్తారు. వారి నుద్దేశించి ప్రసంగిస్తారు. కార్యక్రమాల్లో స్థానిక ఆధ్యాత్మిక వేత్తలు, రాజకీయ ప్రముఖులు పాల్గొంటారు.

ఆపన్నహస్తం... పునర్జన్మకు మార్గం

-డ్రైవర్ నర్సింహులుకు రూ.1.30 లక్షల ఆర్థిక సాయం

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్

మానవత పరిమళించే వేళ కన్నీటి సంద్రంలోనూ ఆశాకిరణాలు మొలకెత్తుతాయి.విధి వంచించిన నిస్సహాయులకు తోటి మనుషుల సహృదయమే సంజీవనిగా మారి పునర్జన్మను ప్రసాదిస్తుంది. కర్నూలు నగర కేంద్రంలో అద్దె గూటిలో అలమటిస్తున్న నీలం నర్సింహులు అనే నిరుపేద కుటుంబానికి ఇటీవల లభించిన సామాజిక అండ ఇందుకు నిలువెత్తు తార్కాణంగా నిలిచింది. రెక్కల కష్టాన్ని నమ్ముకుని, స్టీరింగ్ పట్టి కారు డ్రైవర్‌గా శ్రమిస్తూ భార్యాపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన నర్సింహులు జీవితాన్ని ఒక క్రూరమైన శారీరక రుగ్మత ఒక్కసారిగా కుదిపేసింది.శరీరంలో రక్తపు మలినాలను వడకట్టి ప్రాణాన్ని నిలబెట్టే మూత్రపిండాలు రెండూ పూర్తిగా విఫలమై, ప్రాణాంతక స్థితిలోకి జారుకోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. కష్టపడి పనిచేసే చేతులు నిస్సత్తువతో కుప్పకూలిపోగా, ఇంటి పెద్ద మంచాన పడటంతో ఆ గృహంలో ఆకలి కేకలు, ఆందోళనలు రాజ్యమేలాయి.ఇలాంటి పెను విపత్తు వేళ ఆయన అర్ధాంగి భాగ్యలక్ష్మి ఎనలేని ధైర్యాన్ని కూడగట్టుకుని కుటుంబ భారాన్ని తన భుజస్కంధాలపై వేసుకుంది.ఆడపిల్లల భవిష్యత్తు అంధకారం కారాదన్న తపనతో ఇళ్లలో వంట పనులు చేస్తూ, శారీరక శ్రమతో వచ్చే స్వల్ప రాబడి తోనే ముగ్గురు కుమార్తెల విద్యను కొనసాగిస్తూ,అద్దె ఇంటి ఖర్చులను నెట్టుకొస్తోంది.అయితే,క్రమంతప్పకుండా చేయించాల్సిన డయాలసిస్ ప్రక్రియలు, ఖరీదైన ప్రాణరక్షక మందులు, ఆసుపత్రి పరీక్షల వ్యయం ఆ నిరుపేద ఇల్లాలి శక్తికి మించిన భారంగా మారాయి. రోజువారీ సంపాదన తిండి గింజలకే చాలని పరిస్థితుల్లో,లక్షల రూపాయలతో కూడిన కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స ఆకుటుంబానికి ఎండమావిలా అగోచరం గా మిగిలిపోయింది. మృత్యువు కళ్ల ముందే కదలాడుతుండగా, నిస్సహాయ కన్నీళ్లే ఆ ఇంటి నిత్యప్రార్థనలయ్యాయి. ఈ హృదయ విదారక గాథను నిశితంగా గమనించిన ధర్మపురికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త రేణుకుంట రమేష్ తీవ్రంగా చలించిపోయారు. ఆపదలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవాలన్న సంకల్పంతో, ఆధునిక సాంకేతిక వేదికైన ఫేస్‌బుక్‌ను ఒక మానవీయ వారధిగా మలిచారు. అక్టోబర్ 3న నర్సింహులు దయనీయ పరిస్థితిని, ఆయన భార్య భాగ్యలక్ష్మి బ్యాంక్ ఖాతా వివరాలను సామాజిక మాధ్యమాల్లో పూసగుచ్చినట్లు వివరిస్తూ ఒక విస్తృత పిలుపునిచ్చారు. ఈ విజ్ఞప్తి క్షణాల్లోనే విస్తరించి సహృదయుల అంతఃచేతనను తట్టిలేపింది. స్వదేశం లోని దాతలతో పాటు ఖండాంతరాలు దాటి నివసిస్తున్న ప్రవాస భారతీయులు సైతం స్పందించి, ఆపన్నుడి ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు సాయంగా విరాళాల వెల్లువను కురిపించారు. ఆ విధంగా క్షణాల వ్యవధిలో సమీకృతమైన రూ. 1.30 లక్షల మొత్తం బాధితుడి ఖాతాకు చేరి, శస్త్రచికిత్సా ప్రయత్నాలకు బలమైన ప్రాథమిక ఊపిరిని అందించింది.సమకూరిన ఈ నిధులు కేవలం ఆర్థిక విలువే కాక, సమాజంపై నిరుపేదలకు ఉన్న నమ్మకాన్ని పునరుద్ధరించాయి. సేకరించిన ఈ మొత్తంతో త్వరలోనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో నర్సింహులుకు క్లిష్టమైన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త రమేష్ ధ్రువీకరించారు. సాంకేతికతను స్వార్థానికి కాక పరోపకారానికి వినియోగిస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చో ఈ సంఘటన ప్రత్యక్షంగా చాటిచెప్పింది. తోటివారి బాధను తమ బాధగా భావించి స్పందించే గుణం ఇంకా సజీవంగా ఉందనడానికి, ఒక శ్రామికుడి కుటుంబానికి లభించిన ఈ దాతృత్వ ఆసరా ఒక అపురూపమైన నిదర్శనం.ఆ ముగ్గురు ఆడపిల్లల కళ్లలో వెలిగిన ఆశల వెలుగులు, రేపటి సమాజానికి సాంత్వన చేకూర్చే మానవతా దీపాలుగా నిలుస్తున్నాయి.

ప్రతి ఇంటి నెంబర్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేయాలి

-పన్నుల వసూళ్లలో పురోగతి ఉండాలి
-పని ప్రదేశాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండాలి
-పిడి మదన్ మోహన్

చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 31 : గ్రామాల్లో ప్రతి ఇంటి నెంబర్ కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేయు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డి. ఆర్.డి.ఓ.పి డి మదన్ మోహన్ అన్నారు.శనివారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.నీటి వనరుల ను కాపాడుకునేందుకు మ్యాజిక్ సోక్ పిట్ల పనుల పురోగతిపై సమీక్షించారు .జలసిరి పనులు,మ్యాజిక్ సోక్ పిట్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాల గుర్తింపు,ఫామ్ పాండ్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు పనుల పురోగతి పై చర్చించారు.అర్హులైన వారికిబోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలకు మంజూరుఅందించి నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. విబి జి రామ్ జి పథకంలో కూలీల హాజరు వివరాలు ,కూలీల హాజరును పెంచి,గరిష్ట సంఖ్యలో కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. గ్రామపంచాయతీ నుండి పౌర సేవలు అందిస్తూఇంటి పన్ను వసూళ్లు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్ను చెల్లించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఆయా గ్రామాల్లో చేపట్టే పని ప్రదేశాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు అందుబాటులో ఉండి నిర్దేశించిన ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో అందుబాటులో లేకుంటే శాఖా పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చిరంజీవి, డివివో వకీల్, మండల పంచాయతీ అధికారి మహేశ్వర్ రెడ్డి, ఏవివో దేవేందర్, ఏపీఓ దివ్య, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 31 : హుజూరాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది పనితీరును స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి విభాగంలో రిజిస్టర్లను తనిఖీ చేసి, వైద్య సిబ్బంది నుంచి విధుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.

ప్రతి విభాగంలో రిజిస్టర్ల పరిశీలన

ఫిమేల్ సర్జికల్ క్లినిక్, ఓపీడీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, సర్జికల్ ఓపీ, ప్రాథమిక పరీక్షల గది, ఎక్స్‌రే గది, అత్యవసర చికిత్స విభాగం, డయాలసిస్ కేంద్రం, లేబర్ రూమ్ వెటర్నరీ వార్డ్ తదితర విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల్లో రిజిస్టర్లను పరిశీలిస్తూ సిబ్బంది హాజరు, విధుల కేటాయింపు, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు, గర్భిణులు, చిన్నారులు వస్తున్నారు? వారికి అందిస్తున్న వైద్య సేవలు ఎలా ఉన్నాయి? అని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు.ఆస్పత్రిలోని మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందులు, వాటి నిల్వలు, వివిధ విభాగాలకు సరఫరా చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మందులు సరఫరా చేయకముందే రిజిస్టర్లలో నమోదు చేస్తున్న విషయాన్ని గుర్తించి అభ్యంతరం వ్యక్తం చేశారు. వాస్తవంగా మందులు సరఫరా చేసిన తర్వాతే రికార్డుల్లో నమోదు చేయాలని, రికార్డుల నిర్వహణలో ఇలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని హెచ్చరించారు. అనస్థీషియాకు సంబంధించిన ఇంజక్షన్ల వినియోగ రికార్డుల్లోనూ వ్యత్యాసాలు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మందులు, ఇంజక్షన్ల వినియోగానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

అనంతరం ఆర్ఎంఓ ఛాంబర్‌లో డీసీహెచ్ఎస్, ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులపై పేదలు, సామాన్య ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని, ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో అసిస్టెంట్ కలెక్టర్ హరిప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, ఆర్డీఓ జలకుమారి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రవీందర్, తహసీల్దార్ నరేందర్‌తో పాటు వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సస్పెన్షన్

-విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యంపై కలెక్టర్ చర్యలు

చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 31 : కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతా రాణిని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన కారణాలతో సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 31న జిల్లా కలెక్టర్ ఆసుపత్రిని సందర్శించిన సమయంలో సూపరింటెండెంట్ ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు.అంతేకా కుండా ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఆసుపత్రిలో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తగినంత సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యతను విస్మరించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు ఇతర సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత సూపరింటెండెంట్ పై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు ఈ నేపథ్యంలో లోపాల తీవ్రతను పరిగణలోకి తీసుకొని క్రమశిక్షణ చర్యల్లో భాగంగా డాక్టర్ సునీత రాణిని సస్పెండ్ చేశారు క్రమ శిక్షణ చర్యలు పూర్తయ్యే వరకుసస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు సస్పెన్షన్ కాలంలో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్య స్థానాన్ని విడిచి వెళ్ళరాదని ఆదేశించారు.